


"సుబ్బులూ..." సుబ్బులు ఒళ్ళో పడుకొని తల పైకెత్తి ఆమె కళ్ళల్లోకి చూశాడు వెంకన్న.

"ఊ!" మత్తుగా మూల్గింది.

"నువ్వప్పుడప్పుడు పిచ్చి తింగరినాగ కనిపిత్తావు గాని.... ఒక్కోసారి గుళ్ళో అమ్మోరిలానాకగుపిత్తావే!" తన్మయత్వంతో అన్నాడు.

"ఊ!"

"సినేమాల్లో హీరోయిన్లెందుకు పనికొత్తారే... నీకాలి గోటికి తూగరు....నియ్యమ్మ..... నీ అందం నీ అదీ... నీ ఇదీ... సెప్పలేననుకో!" గట్టిగా వాటేసుకున్నాడు వెంకన్న.

సాయం సంధ్య

పక్షులు గూళ్ళకి చేరుకుంటున్నాయి.

తెల్లావు ఇంటికొచ్చింది. దూడ ఎగిరి గంతేసి తల్లి కడుపులో తల దాచుకుంది. బిడ్డని తనివితీరా ముద్దాడింది తెల్లావు... వెంకన్న ఆ దృశ్యాన్ని కళ్ళు పెద్దవి చేసుకొని మరీ చూశాడు.

"సుబ్బులూ..."

"ఓయ్..."

"తెల్లావు మళ్ళీ జతకట్టిందేటే?"

"అవును!"

చటుక్కున లేచి కూర్చున్నాడు వెంకన్న.

"ఏమ్మావా... ఏటయ్యింది నీకు? కళ్ళు చిట్లించి అడిగింది.

"నియ్యవ్వ.... పశువులూ, పక్షులూ మన కళ్ళముందు జత కట్టేత్తన్నాయిగాని... నువ్వు జతకట్టడం గగనమైపోయిందే!"

ఫక్కున నవ్వింది సుబ్బులు.

"ఎందుకలా నవ్వుతావ్?"

"నవ్వకపోతే మరేటి సెయ్యమంతావ్. ముచ్చాల్లాటి ఇద్దరు పిల్లలుండగా మళ్ళీ కక్కుర్తెందుకూ?"

"ఓయబ్బ... ఉన్నార్లేవే... ఆడపిల్లలు... ఆడపిల్లలు... 'ఆడ' పిల్లలేగాని ఈడపిల్లలవుతారా? రేపు మనకి కాలూ సెయ్యీ ఒంగితే గంజేత్తరా?"

"ఓస్... అదా నీ బాధ... ఆలు గెంజేసే పొదీషన్లో మనవెందుకుండాల... నువ్వూ నానూ కష్టపడదాం. కానీ పరకా కూడబెట్టుకుందాం. కలో గంజో తాగుదాం... వొకలేసేదేటి?" సర్ది చెప్పింది సుబ్బులు.

"అందుకని మరి పిల్లల్నేకన్నంతావా?" సీరియస్‌గా అడిగాడు వెంకన్న.

"దేముడిచ్చిన ఇద్దరు కూతుళ్ళనీ... లచ్చనంగా పెంచుకుందావంతాను".

"నువ్వు లచ్చ చెప్పే..... కూతురు కూతురే... కొడుకు... కొడుకే! నా మాట ఇని ఒక్కొడుకుని కనేసి స్టాపింగు సేసేద్దాం!" కాస్త హుషారుగా

అన్నాడు వెంకన్న. హుషారుగా ఉన్నప్పుడు ఒకటి రెండు ఇంగ్లీషు ముక్కలు వాటంతటవే వస్తాయ్.

"అయ్యన్నీ కుదర్దుగాని, పెద్దదానికి ఆరో ఏడొచ్చింది. దాన్ని బళ్లో ఏయించాల. ఆ సంగతాలోచించావా?" టాపిక్ మారుస్తూ అడిగింది.

"ఆ మాట కొత్తే సిన్నది మాత్రం తక్కువ తిందా. సిన్నదానికీ, పెద్దదానికీ ఏడాదేకదా తేడా. దాన్నీ బళ్లో ఏయించీ!" విసుగ్గా అన్నాడు.

"అవునట మావో.... మర్చిపోయాన్నేను. పెద్దదాంతో పాటు సిగురుదాన్ని బళ్లో సేర్పించేద్దాం!" అంది ఆశగా.

"పనిలో పని... గవురుమెంటోలు పెద్దోళ్ళకి సదువు సెప్పుండట కదా... నువ్వూ ఎల్లి సదువు నేర్చుకో!" ఉక్రోషంగా అన్నాడు.

"అలాగే!" సిన్సియర్‌గా చెప్పింది సుబ్బులు. వెంకన్నకి తిక్క రేగిపోయింది. చివాల్న లేచాడు.

"నియ్యమ్మ.... ఏశానంతే.... తలకాయ తొంబై తొమ్మిది ముక్కలయిపోవాల... ఇందాకటి బట్టి సూత్తన్నాను. నీ వోలకం, వొళ్లుకుంతుంతే పూరికే పిచ్చిరేగిపోతున్నావు. నానేం నిన్ను సినిమాకి రమ్మన్నానా, సికారుకి రమ్మన్నానా... అమాసకీ పున్నానికీ ఒకసారి పక్కలోకి రమ్మంతన్ను. అదీ నాకోసమా... కాదు... కొడుక్కోసం, కొడుకు పుడితే నీకే మంచిది. రేప్పొద్దున ఈ రిచ్చా నాగలేక.... నాను షడన్‌గా గుటుక్కుమంతే... నీకింత గెంజేసినోడు ఆడే... ఈ ఆడకూతుళ్ళు



## ఏమనుకోవాలి!

"ఇటీవల నాకు వచ్చే అవకాశాలన్నీ కాకుల్లా తన్నుకు పోతున్నారు మిగతా హీరోయిన్లు" అంటూ వాపోతోంది అమీషా. "సరే ఆడవాళ్ళకు అసూయ ఎక్కువ అని సమాధానం పడతాం. కాని మగవాళ్ళు కూడా పట్టుబట్టి మార్పిస్తున్నారు. సినిమాలకు సినిమాలు లేచిపోతున్నాయి. అయినా భరించాను. ఇటీవల నేను నటిస్తున్న 'యే జిందగీ కా సఫర్' చిత్రంలో నామీద చిత్రీకరించబడ్డ క్లైమాక్స్‌ను కూడా షారూఖ్ పట్టుబట్టి మార్పించాడు. దీన్నే మనుకోవాలి?" అని బాధగా ప్రశ్నిస్తోంది.

*(బాలీవుడ్ అనుకోవాలి!)*

ఏత్తారంతావా... ఇంత ముందు సూపుతో మందేసుకొత్తే.... నువ్వు కబుర్లతో కాలయాపన సేసేసి... కల్లు మూసి జెల్ల కొట్టెత్తావా? నియ్య..." వెంకన్న కళ్ళు చింతనిప్పులు చెరుగుతున్నై.

సుబ్బులు కేసి చిరుతపులిలా చూస్తున్నాడు.

"అవుతే ఇపుడు నన్నేటి సెయ్యమంతావూ?" అసహనంగా అడిగింది సుబ్బులు.

"ఏటి సేత్తావ్... నాను సెప్పినట్టిను... తొంగో!" ఆర్డరు జారీ చేస్తున్నట్టు అన్నాడు వెంకన్న.

బెదురుతున్న జింకపిల్లలా చూసింది సుబ్బులు. వెంకన్న సుబ్బులు ఒళ్ళో పడుకున్నాడు.

"అమ్మా... ఆకలేత్తందే!" పెద్ద కూతురు వెంకటలక్ష్మి

"ఓలమ్మా బువ్వెట్టే!" చిన్నకూతురు సీతాలు.

సుబ్బులు చటుక్కున లేచి నిలబడింది.

వెంకన్న మండిపడిపోయాడు. పిల్లలకేసి ఎర్రగా చూశాడు. పిల్లలు బిక్కు బిక్కుమంటూ చూస్తూనే...

"ఆ....క....లి!" అన్నారు.

"ఏం పాటొ్డారన్రా... కడుపు మండిపోడానికి... ఇంకా కాసేపు ఆడుకొని రానేకపోనారా... కొంపలు మునిగిపోతున్నట్టు పారొచ్చేసినారు!" ఉక్రోషంగా అన్నాడు.


"ఆల్ల మీదెందుకు ఇరుసుకు పడతావూ.

## అలా వుండలేం

"ఇండస్ట్రీలో మాట్లాడితే సీనియర్లు, జూనియర్లు... గౌరవాలు, హద్దులు ఇలాంటి పదాలు దొర్లుతుంటాయి. ఎవరు సీనియర్లు? ఎవరు జూనియర్లు? హద్దులు ఏవుంటాయి?

మనసుకి నచ్చితే మంచిగా మాట్లాడతాం, లేదా ఎవరి హద్దుల్లో వాళ్ళుంటాం. ఇందులో నేరం చేసేదేముంది?" అంటోంది మమత.

*(ఇందులో నేరం ఏవుంటుంది? తల పొగరే తప్ప!)*



ఉప్పుడు టైమెంతయింది? పసి పిల్లలకి ఆకలెయ్యదా?" పిల్ల తరపున వకల్తా పుచ్చుకొని అడిగింది సుబ్బులు.

"ఆ... నువ్వూ పసిపిల్లవే! ఎల్లాడుకోమని సెప్పూ!" ఉరిమినట్టు అన్నాడు.

"ఎక్కడికి ఎల్లమంతావు?"

"ఇంతసేపు ఎక్కడున్నారే? అక్కడికే!"

"సీకటడిపోయింది... పురుగూ పుట్రా ఉంతాది".

"సత్తే పీడా ఇరగడైపోద్ది... నువ్వు ఓవరేక్షను సేసీవొద్దుగాని ఆల్ని పంపించు!"

"కుదర్దు!" తెగేసి చెప్పింది సుబ్బులు.

"ఏటి కుదర్దు?" సూటిగా అడిగేడు వెంకన్న.

"ఏదీ కుదర్దు ... ముందు వొంట సెయ్యాల" అంది సుబ్బులు.

"వొంట సెయ్యడానికి సేతులూ కాలూ ఉంతేనే కదా!" అంటూ కాస్సేపు మృగంలా మారిపోయాడు వెంకన్న. పిడి గుద్దులు గుద్దుతూ కాలికందిన చోటల్లా తన్నాడు. పిల్లలు బిక్కు బిక్కుమంటూ బిక్క చచ్చిపోయారు.

"సా....వు...లం..... ఏసాలేత్తావా నా దగ్గర.. నిన్ను సూడు ఏటిసేత్తానో.." కసిగా అన్నాడు.

"ఇంకేటి సేత్తావు... పేనాలు తీత్తావు... అంతేనా... తీసెయ్... తాగుబోతు సచ్చినోడా... బుద్దీ గేనం నేదూ.... పిల్లలు సూత్తుండగా నన్ను గొడ్డుని బాదినట్లు బాత్తావా? నీ సేతులిరిగిపోను... నీ కళ్ళు పడిపోను!" శాపనార్థాలు పెడుతూ మెటికలు విరిచింది.

"ఏం కూసినావే!" చటుక్కున లేచాడు.

ఇంతలో వెంకన్న తల్లీదండ్రీ వచ్చారు. గొడవ చప్పున చల్లారిపోయింది.

✣ ✣ ✣

"సుబ్బులూ... ఇదన్నాయం కదే... ఆడు సెప్పిన మాట ఇనకంటన్నావేటీ?" అత్త సూరమ్మ అనునయంగా అడిగింది.

సుబ్బులు పొయ్యిమీద చోళ్ళపిండి తోప ఒండుతుంది. ఎసట్లో పిండి కలుపుతూ వింటుంది.

"అడిగిందానికి సమాధానం సెప్పకుండా ఏటే ఆ గీరోజనం?" ఈసారి సూరమ్మ గొంతులో చిరాకు ధ్వనించింది.

"ఇప్పుడు నన్నేటి సెయ్యమంతావు?"

"ఆడి మాట ఇనమంతన్నాను!"

"ఇంతన్నాను కదా!"

"ఏటింతన్నావు... ఆడు పిల్లలు కావాలంతన్నాడు. నువ్వేమే వొద్దంతన్నావు. మజ్జిలో ఎలాగ సచ్చేదే" సూరమ్మ గొంతులో రవ్వంత బాధ తొంగి చూసింది.

"మీరెవులూ సావొద్దు... నానే సత్తాను. మజ్జిలో పిల్లలు కాళ్ళ సంకెళ్ళయినారు. లేకపోతే... ఈ పేనం ఎప్పుడో ఎగిరిపోను!"


ఆ మాటకి షాక్ తింది సూరమ్మ.

"అయ్యేం మాటలే... శుక్రవారం పూట... సచ్చేవర్ని సాధిత్తావు.. ఆ ఎల్లారమ్మ మీద భారవేసి ఒక పాలి సూడొచ్చుకదా. ఈసారి తప్పకుండా కొడుకే పుడతాడు!"

"పుట్టకపోతే!"

"పుట్టకపోతే ఏటి సేత్తం... మన తలరాతని ఊరుకుంతాం!" నిట్టూరుస్తూ అంది సూరమ్మ.

"ఆ పని ఇప్పుడే సేయొచ్చుగదా... తల రాతని తప్పించడానికి మనవెవలం?" అంది. తోప గిన్నెలో వేసింది. సెనగ నూనె వేసి బెల్లం ముక్క పెట్టింది. సూరమ్మ కళ్ళు వింతగా మెరిశాయి.



## శ్రమకు తగ్గ ఫలం

"నేను భద్రాచలం చిత్రం కోసం పడినంత శ్రమ మరే చిత్రం కోసం పడలేదు. అయితేనేం 'శ్రమ'కు తగ్గ ఫలితం దక్కింది" అంటున్నాడు శ్రీహరి.

శ్రీహరిని యాక్షన్ ఓరియంటెడ్ పాత్రల్లో చూడ్డానికి అలవాటు పడ్డారు ప్రేక్షకులు. ప్రయోగాలు చేస్తే చూడరు. అది పసిగట్టే తన పనితనం చూపించాడు శంకర్ అంటున్నారు పరిశ్రమలోని వాళ్ళు.

"సుబ్బులూ... మా వొచ్చిన కానించి సూత్తన్నాం... నా మనసు మీ మావ మనసు తెలుసుకొని మాం ఏటి తినాలనుకుంతే అయ్యి ఒండిపెడుతున్నావ్... మా కడుపు నిండిపోతాంది. అలాగే నీ మొగుడు మనసు తెలుసుకొని... నడుసుకోవచ్చుగా!" గోముగా చెప్పింది.

సుబ్బులు నిశ్శబ్దంగా ఉండిపోయింది.

అత్తకి ఎలా చెప్పాలో తెలీని అయోమయస్థితిలో ఉండిపోయింది. సూరమ్మ కోడలు దగ్గరికి వచ్చి చిన్నగా -

"ఇదిగో నానెందుకు సెప్తున్నానో ఇనుకో... నువ్వు పిల్లలు పుట్టకుండా... అయేయో మాతర్లు ఓడతున్నావటకదా... అయ్యి మానీసి ఆడి కోర్కె తీర్చు!"

"నావల్ల కాదంతే వినరేం?" చికాగ్గా అంది.

"ఎందుకు వొల్లకాదు!" అత్తా కోడళ్ళ మాటలు వింటున్న వెంకన్న అరిచాడు. అత్తాకోడళ్ళు తుళ్ళిపడ్డారు.

"నువ్వెప్పుడొచ్చినావురయ్యా" ఆశ్చర్యపోతూ అడిగింది తల్లి.

"మీ భాగోతం అంతా ఇన్నాన్లేవే.. నువ్వొల్లకో... ఇయ్యాల అటో ఇటో తేలిపోవాల... ఏటే... ఏటంతావే... నా మాట ఇంతావా? ఇనవా?" వెంకన్న కళ్ళల్లో సింధూరం పూసినట్లయింది.

"ఏటనాల.. ఇంతన్నాను కదా" సుబ్బులు గొంతులో జీర.

"నాకో కొడుకుని కనాల" తెగేసి చెప్పాడు.

"ఎవులు పోసిత్తారు?"

"ఎవులు పోసిత్తారే... నీ... మొ... నాను పోసిత్తానే!"

"ఆ పోసించినావు గాని.... ముందు ఈ ఆడకూతుళ్ళిద్దర్నీ సదివించు... ఆళ్ళకి పెళ్ళి పేరంటం సేయించు... అప్పుడొప్పుకుంతాను... నువ్వు మగోడివని ఒప్పుకుంతాను!" అంది ఉక్రోషంగా.


"నేపోతే మగోడ్నికానా?"

"కాలికేత్తే ఏలికి... ఏలికేత్తే కాలికి ఏత్తావేటీ? అసలు నీ సంపాదనెంత? అందులో మాయగా నీ తాగుడికి పోయిందెంత? మిగిలిందాంట్లో నీ సిల్లర కర్సులికి సీట్ల పేకలకి పోయిందెంత? ఇంటికొచ్చిందెంత? సెప్పమను. ఏ పెద్ద మనిషి సెప్తాడో... ఇంకా పిల్లల్ని కనమని?" సుబ్బులు తెగేసి అడిగింది.

కోడలి మాటలకి సూరమ్మ ప్రతిమలా ఉండిపోయింది.

వెంకన్న తల దిమ్మెక్కినట్లు అలా ఉండిపోయాడు.

లోతు గిన్నెలో 'తోప' రాత్రి చేసిన చేపల పులుసూ వేసి పెట్టింది వెంకన్న ముందు. తోప చేపల పులుసుతో తినడమంటే భలే ఇష్టం. అయినా



ఆటుకేసి ఏటి లేకే పారేసినట్టు సూశాడు.

సుబ్బులు గదిలోకి వెళ్లాడు.

సుబ్బులు పెట్టెలో ఉన్న కోకలు తీసి బైట పడేశాడు. అందులో పిల్లలు పుట్టకుండా ఉపయోగిస్తున్న మాత్రలు కనిపించాయి. వాటిని కసిగా కాలితో నలిపేశాడు. ఇయ్యాల నువ్వు బైటకెళ్లావంటే పేనాలు తీత్తాను. ఓలమ్మా... దీన్ని పక్కింటిక్కూడా ఎళ్లీయొద్దే... తాడో పేడో తేల్చేద్దాం... కొడుకు పుట్టాలే తల్లో అని మొత్తుకుంతుంతే... వొద్దంతంది, దీని బాబు సొమ్ము తెచ్చి పెట్టినట్టు... రేపు నాను సత్తే నాకు తల కొరివి ఎవులు పెడతారే..."

"సచ్చిం తరువాత ఎవులేటి సేత్తారో సూత్తారేటి?" ఉక్రోషంగా అంది.

"అయితే నువు ముండమొయ్యడానికే ఇష్టపడతన్నావా?"

"అనుకో..... లచ్చమాటలనుకో... నాకేం? అన్నిటినీ ఆ బొగమంతుడే సూత్తన్నాడు. ఆడికి తెలుసు. ఎవులి మనసు ఎసుమంటిదో" అంది కళ్ళు ఒత్తుకుంటూ.

"ఓలమ్మీ వొల్లకో.... మాటకి మాట... అగ్గిరాజిపోతాంది. ఎవులో ఒకలు దారికి రావాలకదా... పోనీ ఆడు సెప్పినట్టు ఇనుకో... ఏమో.. ఆడు పుట్టిన ఏలా ఇసేసం వొల్లా... మీరు లచ్చాదికార్లయిపోవచ్చు... మజ్జిలో మీరెందుకు సీటికి మాటికి కొట్టుకు సత్తారు?" ఇద్దరికీ సర్ది చెప్పింది.

వెంకన్న పెద్దపులిలా సబ్బుల్ని అమాంతం మింగేయాలని చూస్తున్నాడు. బెదురు చూపుల్తో దొడ్డిగుమ్మం కేసి పరుగు తీసింది సుబ్బులు.

⁂ ⁂ ⁂

సూరమ్మ సుబ్బయ్య తిరుగు ప్రయాణానికి సిద్ధమయ్యారు. వెంకన్న... సుబ్బులూ పాలు తెనెల్లా కలిసిపోయారు.

సుబ్బులు కొంగు పట్టుకొనే తిరుగుతున్నాడు వెంకన్న.

చీట్ల పేక జోలికీ, చిల్లర ఖర్చుల జోలికీ వెళ్ళడం మానేశాడు. తాగుడు ససేమిరా. ఇంతలోనే ఎంత మార్పు. వెంకన్నలో ఎందుకింత మార్పొచ్చిందో సుబ్బులుకి అర్థం కాలేదు.

"ఒరేయ్ అయ్యా... ఇకముందు సుబ్బులు నువ్వు సెప్పినట్టే ఇనుకుంటాదిరా... మా వెళ్ళొత్తాం!" అంటూ జాగ్రత్తలు చెప్తుంది సూరమ్మ. సుబ్బులు ఆశ్చర్యంగా చూసింది.

"అత్తమ్మా... ఏటి సెప్పినావు.. ఏ మాయమంత్రం ఏసినావు. ఉన్నట్టుండి... ఇలా మారిపోండు?" అమాయకంగా అడిగింది.

"ఏంసేదమ్మా... మా ఎంకిన్నాకి నమ్మకాలెక్కువ. భూత వైజ్జగుడ్ని కలిసినావు. ఆడేదో మాయ మంత్రం ఏసినాడు. ఏటిసేత్తే మనకేం ఆడు ఇపుడు నువ్వు సెప్పినట్టు ఇంతాడు!" అంది లోలోపల మురిసిపోతూ.

"ఈ రోజుల్లో మంత్రాలకి సింతకాయలు రాల్తాయా?"

"రాల్నాయి. ఆ వైజ్జగుడ్ని సూసింతరువాత మారిపోన్ను. ఇద్గో సాచ్చికం" అంటూ పిల్లలు పుట్టకుండా ఉపయోగించే మాత్రల పేకెట్ అందించాడు ముద్దుగా సుబ్బుల్ని దగ్గరికి తీసుకొంటూ.

"నువ్వు నా మాట ఇంతానన్నప్పుడు నాను నీ మాట ఇనాలకదా. మొగుడు పెళ్ళాల ప్రేమకి మజ్జిలో ఇవెందుకూ అడ్డు. ఇసిరెయ్" అంటూ చటుక్కున అతని చేతిలో మాత్రల పేకెట్ తీసుకొని దూరంగా విసిరేసింది.

సూరమ్మ షాక్ తింది.

"మజ్జిలో... ఇదేం సోద్యమే.. ఇంతకాలం ఆడికి పిల్లలు పిచ్చి... కొడుకు పిచ్చి... పట్టుకుందనుకుంటే ఇప్పుడు నీకు పట్టుకుందేవిటీ?" పక్కకి పిలిచి చిన్నగా అడిగింది సూరమ్మ.

"పిచ్చీ లేదు గిచ్చీ లేదు. నాకింక పిల్లలు పుట్టరు!"

"మరి మాతర్లు పారేసినావు!"

"పిల్లలు పుట్టకుండా ఆపరేషను సేయించుకున్నాను కదా!"

"అమ్మా లచ్చికీ... ఎంత గడుసుదానివే" సూరమ్మ కళ్ళు ఎంతగా మెరిశాయి.

"అది సరే నీ కొడుకులో సడన్‌గా ఇంతోటి మార్పు వచ్చిందేటీ ఏటిసేసినావ్?"

"అదీ... అదీ ఎవ్వరికీ సెప్పకు. ఆ భూత వైజ్జగుడే సేత సెప్పించాను. మాకే సంతానం కలిగితే పేనాలకే ముప్పొత్తాదని. అది ఇన్నాక పేనం మీద తీపి ఎవ్వరికి ఉండదు. సూత్తున్నావు కదా ఆడిలో మార్పు.. నువ్వు పిల్లలు కావాలన్నా... ఆడు ఒప్పుకోడు. అయినా ఆడికి అనుమానం రాకుండా కొన్నాళ్ళు మాతర్లు వాడు. ఆ తర్వాత అదే సర్దుకుపోతాడు. సుబ్బులూ... ఆడు మొరటోడుగాని ఆడి మనసు ఎన్నపూస... సంటి బిడ్డలా... ఎలా సూసుకుంటావో!" అంది రవ్వంత బాధగా.

"ఎలా సూసుకుంతానేటీ. మగపిల్లల్లేరన్న బాధ మర్చిపోతాను. ఆడ్ని నా బిడ్డలాగా సూసుకుంతాను!" అంది స్థిర స్వరంతో...

"సాలమ్మా... నా కడుపు నిండిపోయింది. ఇంక ఏ అనుమానమూ లేకుండా ఎల్లిపోతాం... మీరు మట్టుకు సిలకా, గోరింకల్లాగా ఉండండి" అంటూ బైటికి వచ్చింది.

"ఏవిటే... ఏవిటీ అత్తాకోడళ్ళ గుసగుసలు?"

"అది నీ కర్థమైనట్లు సెప్పాలంటే... అవతల బండెల్లిపోద్దిగాని నువ్వు పద!" అంటూ బయల్దేరారు.

తల్లిదండ్రీ కనుచూపు మేరకి వెళ్ళకముందే తలుపులు మూసేశాడు వెంకన్న. ఇల్లంతా నవ్వులతో ప్రతిధ్వనించింది. ❀

